

మోత్కూరు : పనకబండలో వృద్ధురాలిని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

## అభివృద్ధిని కాంక్షించే బీఆర్ఎస్‌నే ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ మోత్కూరు మండలాధ్యక్షుడు రమేశ్

మోత్కూరు, నవంబర్ 11 : అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించే బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఆ పార్టీ మోత్కూరు మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ కోరారు. శనివారం మోత్కూరు మండలంలోని పనకబండలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రీ మేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఆరేగూడెంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు బత్తిని తిరుమలేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, వనం స్వామి, గనగాని నర్సింహ, దబ్బెటి విజయారమేశ్, కూరెళ్ల కుమారస్వామి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

### ఫణిగిరిలో ఇంటింటి ప్రచారం..

నాగారం : ఎమ్మెల్యే కిశోర్ గెలుపు కోసం మండలంలోని ఫణిగిరి గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ ఎర్ర నరేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాతి మహేశ్, చిలుకూరి చిరంజీవి, తీగుళ్ల యాదగిరి, అశోక్, పద్మయ్య, యాదగిరి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కిశోర్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలి

అడ్డగూడూరు : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని డి.రేపాక, బొడ్డుగూడెం గ్రామాల్లో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీరాముల అయోధ్య, నాయకులు కంచర్ల చలపతిరెడ్డి, కన్న వీరన్న, దైద మోహన్‌రెడ్డి, సూరారం భిక్షం, సూరారం రాజు, అండెం సత్యనారాయణ, కొంపెల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.



అడ్డగూడూరు : డి.రేపాక గ్రామ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

## నేడు మోటకొండూర్‌కు ప్రభుత్వ విప్ సునీత రాక

మోటకొండూర్, నవంబర్ 11 : బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి మోటకొండూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు సికిందర్ నగర్, కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెం, కదిరేణిగూడెం, నాంచారిపేట, కొండాపూర్, చాడ, పిట్టలగూడెం, గడ్డగొల్లబావిలో ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- తుంగతుర్తి మండలంలో ఎన్నికల ప్రచారం

తుంగతుర్తి, నవంబర్ 11 : తుంగతుర్తి నియోజకవర్గంలో గత 60 ఏండ్లలో జరుగని అభివృద్ధిని కేవలం తొమ్మిదిన్నర ఏండ్లలో చేసి చూపించినట్లు.. అభివృద్ధి చూసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఏనకుంటతండా, మానాపురం, రావులపల్లి ఎక్స్‌రోడ్, రావులపల్లి, బాపన్నబావితండా, గొట్టిపర్తి, వెంపటి, సింగారంతండా, కాశీతండా గ్రాయాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పింఛన్లు, కల్యాణలక్ష్మి, మిషన్ కాకతీయ, మిషన్ బగీరథ, రైతు బంధు, రైతు బీమా పథకాలే కాకుండా గెలిచిన అనంతరం కేవలం రూ.400కే గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం, నియోజక వర్గంలోని దళితులందరికీ దళిత బంధును అమలు చేయనున్నట్లు తెలిపారు. 24 గంటల కరెంట్ కావాలన్నా, పథకాలన్నీ తిరిగి పొందాలన్నా మూడోసారి ముచ్చటగా కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు ప్రజలు నమ్మొద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, దొంగరి శ్రీను, మట్టిపల్లి వెంకట్, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేశ్‌గౌడ్, గోపగాని శ్రీను, గునగంటి సంతోశ్, ఎంపీటీసీ కేతిరెడ్డి లతారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు చందా వెంకన్న, వెంకన్ననాయక్, యాకూనాయక్, పరమేశ్, విజ్జు, పూర్ణానాయక్ పాల్గొన్నారు.



ఏనుకుంటతండాలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక



ఏనుకుంటతండాలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు

## అక్రమంగా తరలిస్తున్న మద్యం సీజ్

ఆత్మకూరు(ఎం), నవంబర్ 11 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యాన్ని తరలించినా, అమ్మినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మోత్కూర్ ఎక్సైజ్ సీఐ సీహెచ్.చంద్రశేఖర్ తెలిపారు. శనివారం మండలంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్టోబర్ 9 నుంచి నేటి వరకు మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆత్మకూరు(ఎం), మోత్కూరు, గుండాల, అడ్డగూడూరు, వలిగొండ మండలాల్లో రూ.15.9 లక్షల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకొని 59 మందిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

## కొమ్మిడి సుకన్యకు పలువురి నివాళి

బీబీనగర్, నవంబర్ 11 : మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి సతీమణి కొమ్మిడి సుకన్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. పలువురు ఆమె మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, గోలి పింగల్‌రెడ్డి, బొక్క జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కుంభం అనీల్‌కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి వ్యక్తిత్వాన్ని దిగజార్చేలా దుష్ప్రచారం
- ఎన్నికల అధికారులు, పోలీసులకు బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 11(నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ భువనగిరి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై చార్జ్‌షీట్ పేరుతో దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనీల్‌కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం పార్టీ ఎన్నికల ఏజెంట్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి భువనగిరి ఆర్వో కార్యాలయం అలాగే భువనగిరి, వలిగొండ పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. మరోవైపు సీ–విజిల్ ద్వారా బీఆర్ఎస్ నేతలు పలువురు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. శేఖర్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు పాల్పడడమే కాకుండా ఆయన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా ఆరోపణలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ ఛార్జ్‌షీట్ పేరుతో తన సోషల్ మీడియాలో అడ్డగోలు విమర్శలు చేస్తున్నట్లు వెల్లడించారు. దానిపై విచారణ జరిపి, వెంటనే కుంభం అనీల్‌కుమార్‌రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

# గ్రామాలకు సీసీ కళ

### జాజిరెడ్డిగూడెం మండలంలో రూ 2.50 కోట్లతో సీసీ రోడ్లు

### ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ కృషితో మారిన గ్రామాల రూపు రేఖలు

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

అర్వపల్లి, నవంబర్ 11 : ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటూ గ్రామాల ప్రజలు సమస్యల నిలయంలో మగ్గిపోయారు. నేడు స్వపరిపాలనలో అభివృద్ధిలో పట్టణాలకు ధీటుగా పోటీ పడుతూ ప్రతి పల్లె ఆదర్శంగా నిలుస్తున్నది. గతంలో చినుకు పడితే గ్రామాల్లోని వీధులన్నీ చిత్తడిగా మారేవి. గతుకుల దారుల్లో వర్షపు నీళ్లు నిలిచి పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వీధులన్నీ మురికిగా మారి పారిశుధ్య సమస్యలు తలెత్తేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో గతుకులతో ఉన్న మట్టి రోడ్లు సీసీ రోడ్లుగా మారాయి. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో దాదాపు రూ.2.50 కోట్లతో మండలంలోని అన్ని గ్రామాల్లోని వీధులు సీసీ రోడ్లుగా మారి సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ఏ గ్రామానికి వెళ్లినా అద్దంలా సీసీ రోడ్లే దర్శనమిస్తున్నాయి. దాంతో ఎమ్మెల్యే కిశోర్‌కు జేజేలు కొడుతూ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జాజిరెడ్డిగూడెంలోని ఓ వీధిలో వేసిన సీసీ రోడ్డు

### కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి



గతంలోని ప్రభుత్వాలు మాటలకే పరిమితం అయ్యేవి. వర్షం వస్తే బజార్లన్నీ బురదతో నిండేవి. దుర్వాసన వెదజల్లుతూ దోమలతో మురికి కూపంగా ఉండేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సహకారంతో మా గ్రామంలోని చిన్న సందులో కూడా సీసీ రోడ్డు వేశారు. ఏ బజారుకు వెళ్లినా సీసీ రోడ్లే కనిపిస్తున్నాయి. ఇంత అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుంది. నా ఓటు బీఆర్ఎస్ ప్రభుత్వానికే. – **ఉయ్యాల రాము, కాసర్లపహాడ్**

### నా ఓటు కిశోర్ అన్నకే



మా ఊళ్లో గతంలో వర్షం వస్తే మురికి, బురద బజార్లతో ఇబ్బంది పడేవాళ్లం. నడిచి వెళ్లేందుకు కూడా వీలుండేది కాదు. ఎమ్మెల్యే కిశోర్ అన్న కృషితో ఇప్పుడు అన్ని బజార్లు సీసీ రోడ్లు అయ్యాయి. మా ఇబ్బందులు తీర్చిన కిశోర్‌కుమార్‌కు గ్రామస్తులంతా రుణపడి ఉంటారు. నా ఓటు కిశోర్ అన్నకే. – **గండమల్ల యల్లయ్య, జాజిరెడ్డిగూడెం**